చిత్తడి కాలం.. పాములతో భద్రం!

- పొలాల్లో పొంచి ఉన్న ప్రమాదాలు
- ఆదమరిస్తే కాటేస్తాయ్
- ఏమరపాటుగా ఉంటే ప్రాణాలకే ముప్పు
- వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి
- స్థానిక ఆసుపత్రిల్లో అందుబాటులో మందులు


ప్రమాదకరమైన త్రాచుపాము

గడివేముల: వర్షాకాలంలో పాములు ఎక్కువగా కని పిస్తుంటాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతంలోని సరి హద్దు గ్రామాల్లో, దట్టమైన పొదల సమీపంలో సం చరిస్తుండటం సాధారణమే. అయితే ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా పాముకాటుకు గురయ్యే ప్రమాదం ఉంది. కొన్ని రోజుల కిందట కొరప్రొ లూరు బర్రెలకు మేపు తీస్తుండగా ఓ మహిళ పాము కాటుకు గురై చనిపోయింది. అదేవిధంగా మంద్ర కప్ప, తేలు కాటుకు గురై పలువురు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఏటా జూలై నుంచి సెప్టెం బర్ వరకు పాములు, ఇతర విష కీటకాల బెడద ఉంటుంది. పొలాల్లో పచ్చికబయళ్లు పెరగడంతో ఎక్కడ ఏ విష పురుగు ఉందో గుర్తు పట్టడం కష్టం ఉంటుంది. అయితే అన్నదాత అప్రమత్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను అధిగమిం చవచ్చని వైద్యులు చెబుతున్నారు.

నిర్లక్ష్యం తగదు..

ప్రస్తుతం విషపూరిత జీవులు విరివిగా పంట పొలాల్లో సంచరిస్తూ ఉంటాయి. ముఖ్యంగా పాములు ఎలుకలను, కప్పలను తినేందుకు బయట తిరుగుతూ, చెట్ల పొదల్లో దాగుంటాయి. అలాంటి సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఏదైన ప్రమాదం సంభవించినప్పుడు నిర్లక్ష్యం వహించకూడదు. ముఖ్యంగా పాము కాటేస్తే ఒం టిపై రెండు లేదా నాలుగు కామా (,) ఆకారపు గుర్తులు పడతాయి. అరగంటలోపు విషం ఒళ్లంతా పాకి నాడి వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. కండ్లు మూతలు పడడం, చేతులు, కాళ్లకు తాత్కాలికంగా పక్షవాతం రావడం, మాట ఆగిపోవడం, నాలుకకు రుచి తెలియకపోవడం వంటి లక్షణాలు కనిపి స్తాయి. రక్త పింజర కరిచిన భాగం ఉబ్బి తీవ్రంగా నొప్పి కలిగిస్తోంది. అర గంటలో నోట్లోంచి, చెవు ల్లోంచి రక్తస్రావం జరుగుతుంది.

పాముకాటేస్తే ఇలా చేయాలి..

పాముకాటుకు గురైన వారు ఎలాంటి ఆందోళన చెందకూడదు. తీవ్రమైన ఒత్తిడికి గురైతే గుండె పోటు వచ్చే ప్రమాదం ఉంది. పాము కాటువేసిన భాగాన్ని ఎక్కువగా కదిలించరాదు. ఆ భాగాన్ని బట్టతో లేదా టవల్‌తో గట్టిగా కట్టాలి. ఇలా చేయడం వల్ల విషం శరీరంలోకి వ్యాపించదు. కట్టును పది నిమిషాలకు ఒకసారి వదిలి మళ్లీ కడుతూ ఉండాలి. పాము కాటు వేసిన చోట కొత్త బ్లేడుతో ప్లస్ (+)గుర్తు మాదిరి ఒక సెంటీమీటర్ లోపలి వరకు కోయాలి. కాసేపటికి విషంతో కూడిన రక్తం దానంతట అదే బయటకు పోతుంది. సాధ్య మైనంత తొందరగా సమీపంలోని ఆసుపత్రికి తీసు కువెళితే విషానికి యాంటీ వీనమ్ తీసుకుంటే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు. అన్ని ప్రాథమిక ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని వైద్యులు తెలిపారు. రాత్రి వేళల్లో పొలం వద్దకు వెళ్లే రైతులు శబ్దం చేస్తూ టార్చ్‌లైట్ వెంట తీసుకెళ్లడం మంచిది.

అప్రమత్తంగా ఉండాలి



పాము నుంచి రక్షించు కునేందుకు అప్రమత్తంగా ఉండాలి. పాముకాటుకు గురైతే యాంటి వీనమ్ మందులు అన్ని ప్రాథమిక కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయి. కాటుకు గురైన వ్యక్తి శరీరంలో మార్పులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది.

– డాక్టర్ మొల్లా జబీన్, వైద్యాధికారిణి, పీహెచ్‌సీ, గడివేముల

అన్ని పాములు ప్రమాదకరం కాదు

మనకు కనిపించే అన్ని పాములు విషపూరితం కాదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. నాగుపాము, కట్ల పాము, రక్తపింజర వంటి పాముల వల్లే ప్రమాదం ఉందని చెబుతున్నారు. సాధారణంగా 50 శాతంపైగా పాముల వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని అంటు న్నారు. పాము కాటేసిన వెంటనే వైద్యం చేయించుకుం టే ఎలాంటి సమస్య ఉండదు.

విషపూరిత పాములు.. ప్రథమ చికిత్స

రక్తపింజర: ఎక్కువగా అటవీ ప్రాంతంలో ఉంటుం ది. ఈ పాము కాటు వేస్తే 2 గంటల తర్వాత విషం శరీరానికి ఎక్కుతుందని చెబుతున్నారు. రక్తపిం జర కాటువేసిన వెంటనే అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆస్పత్రులకు వెళ్లి వైద్యం పొందాలి.

నాగుపాము: నాగుపాము అత్యంత ప్రమాదకర మైంది. ఈ పాము కాటువేస్తే 15 నిమిషాల్లో విషం ఎక్కుతుందని. ముందుగా పాముకాటు వేసిన చోట వెంటనే కట్టు కట్టాలి. తదుపరి పాము కాటుకు గురైన వ్యక్తిని ఆస్పత్రికి తరలించాలి. నాగుపాము విషం ప్రధానంగా నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

కట్లపాము: కట్లపాము కాటువేసిన వెంటనే విషం రక్తంలో కలుస్తుంది. ప్రాణాపాయం ఎక్కువ. పాము కాటు వేసిన వెంటనే ఆస్పత్రిలో చేర్పించి వైద్యం చేయించాలి. కట్లపాము విషం రక్తంలోకి చేరకముందే వైద్యం. చేయిస్తే ప్రాణాపాయం నుం చి బయటపడే అవ కాశం ఉంది.

వదలని వర్షాలు


తొగర్చేడు బ్రిడ్జి వద్ద గుర్రపుడెక్క

పాణ్యం : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలో వాగులు, వంకలు ఏకమైయ్యాయి. పాణ్యం వద్ద ఉన్న వొద్దెల వాగుకు బ్రిడ్జి లెవెల్‌లో ప్రవహించింది. తొగర్చేడు గ్రామం వద్ద కుందూ నదిపై నిర్మించిన బ్రిడ్జిపై గుర్రపుడెక్క భారీగా వచ్చి అడ్డుపడింది. నదికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతుండగా నీరు దిగువకు వెళ్లేందుకు వీల్లు లేకుండా పిల్లర్లకు అడ్డు పడింది. రెవెన్యూ అధి కారులు నదీ పరివాహక ప్రజలను హెచ్చరించారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం రైతులు సాగు చేసిన పం ట పొలాల్లో వర్షపునీరు నిల్వ ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న, పత్తి పంటల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో రైతులు నీటిని దిగువకు పంపుతున్నారు.

గడివేముల: గత ఐదు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రహదారులు జలమయం కావటంతో పాటు పొలాల్లో నీరు నిలిచింది. మెట్ట ప్రాంత రైతులకు ఈ వర్షంతో పంట పొలాలు కళక ళలాడుతున్నాయి. గురువారం మండల వ్యాప్తంగా 59 మిమీ ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధి కారులు తెలిపారు.

క్లుప్తంగా

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ మల్లేష్‌కుమార్

సి.బెళగల్: వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఏఓ మల్లేష్‌కుమార్ సూచించారు. మండలంలోని కంబదహాల్ ఆర్బీ కేలో రైతులతో సమావేశమైన ఆయన పీఎం కిసాన్ సన్మాన్ నిధి యోజన పథకంపై అవగా హన కల్పించారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వాలు అందించే రైతు భరోసా, పీఎం కిసాన్ సాయంతోపాటు, ఆర్బీకేల ద్వారా రాయి తీపై వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కూలిన మట్టిమిద్దె


కొత్తకోటలో కూలిన మట్టి మిద్దె పైకప్పు

సి.బెళగల్: మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గురువారం ఉప్పరి వెంకటేష్‌కు చెందిన మట్టి మిద్దె పైకప్పు కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. బాధితుడికి అధికారులు ప్రభుత్వ సాయం అందజేసి ఆదుకోవాలని గ్రామ పెద్దలు, బాధి తులు కోరారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పండి


గూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

గూడూరు: మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొ ల్పాలని కోరుతూ గురువారం పట్టణంలో క్రైస్త వులు ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు పాస్టర్ రెవ. ఎం. రవికుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ఏబీఎం చర్చి దగ్గర నుంచి ప్రధాన వీధుల గుండా ప్ల కార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, జిల్లా దళిత జేఏసీ సామాజిక ఉద్యమ నాయకుడు సుభాకర్, నాయకులు రాజశేఖర్, సుందర రాజు, శాంసన్, బండిరాజు, శ్యామసుందర్, ఆబేలు, పాలు, కోళ్ల రంగయ్య పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి


ఓటరు జాబితా వెరిఫికేషన్ సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ జయన్న

కోడుమూరు రూరల్ : బీఎల్వోలు ఇంటింటి సర్వేను వంద శాతం పూర్తి చేసి ఓటరు జాబి తాలో ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా రూపొందించాలని తహసీల్దార్ జయన్న సూచిం చారు. మండల కేంద్రం కోడుమూరులో బీఎ ల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను గురు వారం తహసీల్దార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలపై నెల రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని, బీఎల్వోలు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితాలోని వివరా లను పరిశీలించాలన్నారు. అదేవిధంగా చనిపో యిన, డబుల్ ఎంట్రీ ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు. 18ఏళ్లు నిండిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయడంతో పాటు, ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరా లను స్వీకరించి పరిష్కరించాలని బీఎల్వోలకు సూచించారు.

కల్లూరులో 51.2 మిమీ వర్షపాతం నమోదు


నెరవాడ బ్రిడ్జిపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

కల్లూరు: గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తు న్నాయి. బుధవారం రాత్రి కురిసిన వర్షంతో మం డల వ్యాప్తంగా 51.2 మిమీ వర్షపాతం నమోదైం ది. వంకలు వాగులు, పొంగిపొర్లాయి. పంటపొ లాల్లో వర్షం నీరి నిలిచింది. పొలాలు సాగు పనులకు పదునవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో మండలంలో మొత్తం సాగు విస్తీర్ణం 13,000 హెక్టార్లు కాగా ఇప్పటికే 4,500 హెక్టార్లలలో పత్తి, మొక్కజొన్న, ఆముదం, కంది పంటలు సాగైనట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రస్తుతం కురిసిన వర్షా లతో పదునైన పొలాలో పంట కాలం తక్కువ ఉన్న పంటలను సాగు చేసుకోవాలని సూచిస్తు నారు. ఆముదం, జొన్న, మొక్కజొన్న, కొర్ర, మినుము, పెసర, కందిని అంతర పంటగా విత్తు కోవచ్చన్నారు. పత్తి పంట విత్తుకుంటే గులాబీ పురుగు తీవ్రత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

పారదర్శక పాలనకు నిదర్శనం జగనన్న


పి రుద్రవరంలో లబ్ధిదారురాలికి ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్
- దిన్నెదేవరపాడు, పి రుద్రవరంలో జగనన్న సురక్ష కార్యక్రమం

కర్నూలు (న్యూటౌన్): పారదర్శక పాలనకు నిదర్శనం జగనన్న ప్రభుత్వమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. గురువారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు, పి రుద్రవరం గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఉచితంగా సర్టిఫికెట్లు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం గ్రామ సచివా లయ సిబ్బంది, వలంటీర్ల ద్వారా కృషి చేస్తోంద న్నారు. గతంలో ఏ సర్టిఫికెట్ పొందాలన్నా ప్రజలు రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. జగనన్న సురక్ష కార్య క్రమంతో ఆ బెడద తప్పిందని, ప్రజలకు ఇంటి వద్దనే ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నట్లు తెలి పారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుం దామని పిలుపునిచ్చారు.

81వేల గడపలకు వెళ్లి.. సమస్యల పరిష్కారం

దేశ రాజకీయ చరిత్రలో ఇంటింటికీ ఎమ్మెల్యే వచ్చిన దాఖలాలు లేవని, జగనన్న ప్రభుత్వంలో గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంతో నియోజక వర్గంలో 81వేల గడపలకు నేరుగా వెళ్లి ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పరి ష్కారం చేశామని చెప్పారు. టీడీపీ అధినేత చంద్ర బాబు 2014 ఎన్నికల ముందు 600 హామీలిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో దిన్నెదేవరపాడులో 1800, పి రుద్రవరంలో 413 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారు లకు అందజేశారు. కార్యక్రమంలో కర్నూలు రూరల్ తహసీల్దార్ శివరాముడు, ఎంపీడీఓ అజాంఖాన్, కర్నూలు ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ–2 నెహేమ్యా, సర్పంచ్ మధు, ఎంపీటీసీలు రామ్‌నాథ్ రెడ్డి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క రోజులోనే ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్



ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు స్వీకరించారు. ఒక్క రోజులోనే వేగంగా, సుల భంగా ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫి కెట్ అందజేయడం ఎంతో సంతోషంగా ఉంది. గతం లో ఏ సర్టిఫికెట్ కావాలన్నా 15 రోజుల నుంచి 20 రోజుల వరకూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందజేస్తూ, మరోవైపు ఉచితంగా సర్టిఫికెట్లు అందజేయడం అభినందనీయం.

– ఓంకార్ నాయుడు, దిన్నెదేవరపాడు గ్రామం

ఇంటి వద్దకే సేవలు సంతోషకరం



వలంటీర్ ఇంటి వద్దకే వచ్చి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తులను స్వీకరించారు. కేవలం ఒక్కరో జులోనే కుల, ఆదాయ ధ్రువీ కరణ పత్రాలు రెండూ ఉచితంగా ఇచ్చారు. వలం టీర్‌ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందించడంతో పాటు ధ్రువపత్రాలను సైతం ఉచితంగా ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉం ది. ప్రభుత్వ పాలన ప్రజలందరూ మెచ్చుకునేలా ఉంది.

– తులసి, పి రుద్రవరం గ్రామం

ఘనంగా చిన్న సరిగెత్తు


సి.బెళగల్‌లో చిన్న ఇమాం ఖాశీంను ఊరేగిస్తున్న భక్తులు

సి.బెళగల్: మండల పరిధిలోని గ్రామాలలో బుధ వారం రాత్రి మొహర్రం వేడుకలలో భాగంగా చిన్న సరిగెత్తును ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో చిన్న ఇమాంఖాశీం పీర్లను, గొల్లలదొడ్డి గ్రామంలో చందమామయ్య పీర్ల చావిళ్లలో బుధ వారం రాత్రి ఫాతెహాలు నిర్వహించి, గురువారం వేకువ జామున గ్రామంలో ఊరేగించారు. అదేవిధం గా ఇనగండ్ల, బ్రాహ్మణదొడ్డి, పోలకల్, బురాన్‌దొడ్డి గ్రామాలలో కూడా భక్తులు మొహర్రం ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

నేడు పెద్ద సరిగెత్తు

మొహర్రం వేడుకలలో భాగంగా మండలంలోని గ్రా మాలలో శుక్రవారం పెద్ద సరిగెత్తు నిర్వహించనున్న ట్లు గ్రామ పెద్దలు, ఉత్సవ నిర్వాహకులు తెలిపారు.

గూడూరు రూరల్: మండలంలో గురువారం చిన్న సరిగెత్తు వేడుకలు ఘనంగా జరిగాయి. కులమతాలకు అతీతంగా భక్తులు పీర్ల దేవుళ్లను దర్శించుకుని మొక్కు బడులు చెల్లించుకున్నారు.

నేడు పెద్ద సరిగెత్తు

కోడుమూరు రూరల్ : మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పెద్ద సరిగెత్తు వేడుకలను నిర్వహించేందుకు నిర్వాహ కులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం మండలం లోని వెంకటగిరి గ్రామంలో పగలు సరిగెత్తు వేడు కలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున పీర్లదేవుళ్లకు చదివింపులు చదివించారు. కాగా శుక్రవారం రాత్రి జరిగే పెద్ద సరిగెత్తు వేడుకల అనంతరం శనివారం సాయంత్రం పీర్లదేవుళ్లు ఏటికి వెళ్లడంతో మండలంలో మొహర్రం ఉత్సవాలు ముగు స్తాయని కోటవీధి పీర్లచావిడి నిర్వాహకులు నాయబ్ ఖాజామొద్దీన్ తెలిపారు.


వెంకటగిరిలో పీర్లస్వాములను ఊరేగిస్తున్న దృశ్యం

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంతంగా జరుపు కోవాలని కోడుమూరు ఎస్‌ఐ శ్రీనివాసులు సూచిం చారు. ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఎవ్వరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ హెచ్చరించారు.

పైసా ఖర్చు లేకుండా ధ్రువీకరణ పత్రాలు

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- 32వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం


ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను పైసా ఖర్చులేకుండా ఉచితం గా అందిస్తుందని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపా ల్‌రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 32వ వార్డు ముజఫర్‌నగర్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులై ఉండి సంక్షేమ పథ కాలు రాని వారిని గుర్తించి, పథకాలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, ఫ్యామిలీ మెంబర్, మ్యూటేషన్, ఆధార్‌కార్డుకు మొబైల్ నంబర్ లింక్, కొత్త రేషన్ కార్డు, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ తదితర 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.గత టీడీపీ పాలనకు ఈ నాలుగేళ్ల కాల వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాను గమ నించాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుప రిపాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసులు, నోడల్ ఆఫీసర్ గోపాల కృష్ణ, స్పెషల్ ఆఫీసర్ క్రిష్ట ఫర్, నాయకులు గోపినాథ్, ఉస్మాన్, కుల్లాయమ్మ, హుస్సేన్ సాహెబ్, బాషా, రామన్న పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి రక్ష

జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి రక్ష అని కార్పొరే టర్ శ్వేతారెడ్డి అన్నారు. గురువారం 41వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి, లబ్ధిదారు లకు ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రామ లింగేశ్వర్, నాయకులు గంగులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు (న్యూటౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాల వ్యవ స్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకువచ్చారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. గురువారం కర్నూలు మండలం ఈ తాండ్రపాడు గ్రామం లోని ఇందిరమ్మ కాలనీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం–2 భవనాన్ని ప్రారంభిం చారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేశారు. అనంతరం సచివాలయ భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని ఆవి ష్కరించారు. ఆయన మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ సచివాలయ వ్యవస్థతోనే సాధ్యమని అన్నారు. ఎంపీడీఓ అజాంఖాన్, పీఆర్ ఏఈ రవిమోహన్‌రెడ్డి, కర్నూలు ఎంపీపీ ధర్మవరం వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ–2 నెహేమ్యా, సర్పంచ్ బాలపీర, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేయండి

సి.బెళగల్: మండలంలో కురుస్తున్న వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని వీఆర్వోలను తహసీల్దార్ శేషఫణి ఆదేశించారు. గురువారం ఆయన వీఆర్వోలతో మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాత మిద్దెలు, గోడలు కూలే ప్రమాదం ఉందని, అలాంటి వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వసతిని, సౌకర్యాలను కల్పించాలన్నారు. చాటింపుల ద్వారా వాతావరణ, వరద పరిస్థితులను ప్రజ లకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా 49.8 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదు అయ్యిందని మం డల గణాంకాధికారి ఆదినారాయణ తెలిపారు.

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు


లబ్ధిదారునికి సర్టిఫికెట్ పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, వైఎస్సార్‌సీపీ నేతలు

కోడుమూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎం తో మేలు చేకూరిందని ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలి పారు. కోడుమూరులోని స్త్రీశక్తి భవనంలో గురు వారం ఎంపీడీఓ చంద్రశేఖర్ జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 424మందికి 11రకాల సర్టిఫికెట్లతో పాటు కౌలు కార్డులను అందజే శారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సర్టిఫికెట్ల కోసం సం బంధిత కార్యాలయాల చుట్టు తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం జగనన్న సురక్ష ద్వారా నేరుగా ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. మండ లంలో జగనన్న సురక్ష కార్యక్రమం ముగిసిందని, ఇప్పటి వరకు మొత్తం 21 గ్రామ సచివాలయాల ద్వారా 12,173 సర్టిఫికెట్లను ప్రజలకు అందజేశామని ఎంపీడీ వివరించారు. కార్యక్రమంలో డీటీ రామాంజి నేయులు, ఈఓ అజయ్‌భాస్కర్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు అద్దుగల రాజశేఖర్ రెడ్డి, లాయర్ ప్రభా కర్, షాకీర్‌బాషా, ప్రతాప్‌రెడ్డి, ఏకాంబరం, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఇలాంటి సేవలను ఏ ప్రభుత్వం కల్పించలేదు



గతంలో ఏవైనా సర్టిఫికెట్లు కావాల్సి వస్తే రోజుల తరబడి ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. అయితే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకూడదన్న ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే వలంటరీలు వచ్చి దరఖాస్తు చేయించి సర్టిఫి కెట్లను ఉచితంగా అందజేయండం సంతోషక రం. ఇలాంటి సేవలను ఏ ప్రభుత్వం కూడా కల్పించలేదు.

– గోవిందు, కోడుమూరు.

అర్హత ఉంటే ఇంటి వద్దకే పథకాలు

గడివేముల: సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అం దించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం చేపడుతు న్నట్లు నంద్యాల వ్యవసాయ కమిటీ చైర్మన్ శిరుప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పెసర వాయి, ఒండుట్ల సచివాలయాల జగనన్న సురక్ష గురువారం సమావేశం నిర్వహించారు. అర్హత ఉం టే చాలు ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అనం తరం లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయ కులు పెసరవాయి శ్రీకాంత్ రెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పెసరవాయిలో ధ్రువపత్రాలు అందిస్తున్న అధికారులు, నాయకులు

పాణ్యం : మద్దూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్య క్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ దస్తగిరి లబ్ధిదారు లకు సర్టిఫికెట్లు అందించారు. సర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ గుద్దేటి సుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

సి.బెళగల్: ప్రతిఒక్కరూ వ్యక్తిగతంతోపాటు పరిస రాల శుభ్రత పాటించాలని ఈఓఆర్డీ సందీప్ సూచించారు. మండల పరిధిలోని మారందొడ్డి గ్రామంలో గురువారం ఆయన పర్యటించి పారి శుద్ధ్య సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ గ్రామస్తులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందును సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, ప్రతిఒక్కరూ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు.

నేడు 'జగనన్న సురక్ష'

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలం నిడ్జూరు, జి శింగవరం గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కర్నూలు ఎంపీడీఓ అజాంఖాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు మండల అధ్యక్షురాలు ధర్మవరం వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ ప్రసన్నకుమార్ హాజరవుతారన్నారు. మండల పరి ధిలోని అధికారులు, సచివాలయ సిబ్బంది, వలం టీర్లు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

కరువుతీరా వర్షాలు!


పత్తిపైరులో నిలిచిన వర్షంనీరు

కోడుమూరు రూరల్ : తుపాన్ ప్రభావంతో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలత రైతుల కరువు తీరిపోయింది. బుధవారం రాత్రి పుంచి గురువారం ఉదయం వరకు ఏకధాటిగా వర్షం కురియడంతో మండలంలో 47.2మి.మీ వర్షపాతం నమోదైంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల ఖరీఫ్ కింద సాగు చేసిన పత్తి, కొర్ర, వేరుశనగ, కంది, పొద్దుతిరుగుడు పంటలు కళకళలాడుతున్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో వర్ష పునీరు నిలిచిపోయి పత్తి, ఉల్లి పైరు దెబ్బతిన్నాయి. ఈ మేరకు గురువారం వెం కటగిరిలో రైతులు సాగు చేసిన ఉల్లి పైరును ఏఓ పరిశీలించారు. అధిక వర్షాల వల్ల దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.